

రాజ్యంగ దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తున్న కలెక్టర్ హరినారాయణన్, జెసి వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ మేఘస్వరూప్, డిఆర్ఓ రాజశేఖర్లు.

# రాజ్యాంగం ప్రతి ఒక్కరికి గర్వకారణం

**- కలెక్టర్ హరినారాయణన్**

చిత్తూరు, నవంబర్ 26 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి ఒక్కరికి గర్వకారణమని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. రాజ్యంగ దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్‌లో శనివారం కలెక్టర్ హరినారాయణన్ కలెక్టరేట్‌లో రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కలెక్టరేట్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టర్ మాట్లాడుతూ మన దేశంను గణతంత్ర ప్రజా స్వామ్య దేశంగా తీర్చిదిద్దుకొన్న రోజును జాతీయ రాజ్యాంగ దినోత్సవంను నిర్వహించు కొంటు న్నామన్నారు. రాజ్యాంగం ప్రస్తావన ద్వారా మన రాజ్యంగం గొప్పదనం ప్రతి ఒక్కరికి అర్థం అవుతుందన్నారు. భారత రాజ్యంగంను ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకొంటున్నామన్నారు. భారత రాజ్యంగ సభ భారత రాజ్యంగంను నవంబర్ 26న ఆమోదించిందని, 1950 జనవరి 26వ తేదీ నుండి భారత రాజ్యంగం అమలులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ మేఘస్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్, కలెక్టరేట్ ఎఓ కులశేఖర్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




### చంద్రప్రభ వాహనంపై

# పద్మావతిదేవి విహారం



తిరుచానూరు, నవంబర్ 26 ప్రభాతవార్త:

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఏడవ రోజు శనివారం రాత్రి చంద్రప్రభవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. ఈ వాహనసేవల్లో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్, చిన్న జీయర్ స్వాములు, చంద్రగిరి ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, ముర్రంశెట్టి రాములు, జేఈఓ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఏఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి, ఏవిఎస్ఓ శైలేంద్రబాబు, సూపరింటెండెంట్లు శేషగిరి, మధు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికి సంక్షేమ ఫలాలు

### రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్‌కె రోజా



నింద్ర, నవంబరు 26 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నదని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని నెట్టేరి గ్రామపంచాయితీలో రాష్ట్ర ప్రభుత్వం డిబిటి ద్వారా పేదలకు అందజేసిన సంక్షేమ పథకాల కరపత్రాన్ని లబ్దిదారులకు మంత్రి రోజా చేతుల మీదగా అందజేసారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని నమ్మి ఓటువేసిన వారికి, వేయని వారికి ప్రతి ఒక్కరికి వివిధ పథకాల రుపంలో సహాయం అందజేస్తున్నరన్నారు. గతంలో రాష్ట్రంలో పరిపాలన చేసిన నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామిలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసారని విమర్శించారు. రాష్ట్రంలో వైయస్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం ఏర్పాడి మూడు సంవత్సరాలలో వైకాపా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దనాలలో 98శాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అబివృద్ధి చెందాలని వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రాజదానులు తీసుకొని వస్తా వుంటే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు 29 గ్రామాలే రాజధాని అని రియల్‌ఎస్టేట్ వ్యాపారస్థులకు మద్దతు తెలుపుతున్నారని విమర్శించినారు. పేదలకు సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తావుంటే టిడిపి నాయకులు సంక్షేమ పథకాలు అందజేయడం వలన రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని విమర్శిస్తావుండారని తెలిపారు. తహాశీల్దారు అమరేంద్రబాబు, యంపిడిఓ వేణు, యంపిపి దీపా జలంధర్‌రాజు, మండల వైకాపా కన్వీనర్ వేణురాజు, సింగల్‌విండో చేర్మన్ మునిక్రిష్ణారెడ్డి, రాష్ట్ర వైకాపా యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్, కో ఆప్షన్ మెంబరు అనిల్, యంపిటిసిలు విజయ, విజేష్, వెలుగు ఎపియం చంద్రకళ, సిడిపిఓ శోభారాణి, నాయకులు గోపి, నాథముని, మహేష్, రామచంద్రారెడ్డి, తోయజాక్షి, సంపత్‌కుమార్, బాబురెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# షార్‌కు హ్యాట్రిక్

**ఈ ఏడాది మూడు పిఎస్‌ఎల్‌వి రాకెట్ల సక్సెస్**
**శ్రీహరికోట నుంచే ఆదిత్య ఎల్1 ప్రయోగం**
**ఇస్రో చైర్మన్ సోమనాథ్**







శ్రీహరికోట (తడ), నవంబర్ 26 ప్రభాతవార్త

శ్రీహరికోట మరోసారి మురిసింది. ఈ ఏడాది మూడో పిఎస్‌ఎల్‌వి రాకెట్ విజయవంతంగా అంతరిక్షానికి దూసుకెళ్లింది. శనివారం మధ్యాహ్నం శ్రీహరికోట నుంచి ప్రయోగించిన పిఎస్‌ఎల్‌వి సి-54 రాకెట్ అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంది. భారత శాస్త్రవేత్తలు ఈ ఏడాది మన స్వదేశీ ఉపగ్రహాలతో పాటు విదేశీ ఉపగ్రహాలను సైతం షార్ నుంచి పదే పదే ప్రయోగించి వాణిజ్య లాభాలను ఆర్జిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న పిఎస్‌ఎల్‌వి సి-52 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. ఇఓఎస్-4 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యకు చేర్చారు. ఆ తర్వాత జూన్ 30న పిఎస్‌ఎల్‌వి సి-53 రాకెట్‌ను ప్రయోగించారు. పక్కా కమర్షియల్‌గా మూడు సింగపూర్ ఉపగ్రహాలతో ఈ రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లింది. పిఎస్‌ఎల్‌వి రాకెట్లను పదేపదే రూపొందించి ప్రయోగించడం ఇస్రో శాస్త్రవేత్తలకు కొత్తకాదు. ఇప్పటికి 56 పిఎస్‌ఎల్‌విలను ప్రయోగించగా, అందులో కేవలం రెండు మాత్రమే విఫలం చెందాయి. షార్‌లో శనివారం వేలసంఖ్యలో వీక్షకులు రాకెట్ ప్రయోగాన్ని తిలకించేందుకు తరలివచ్చారు. సూళ్లూరుపేట, శ్రీహరికోట మార్గం వాహనాలతో క్రిక్కిరిసింది. వందలాది సంఖ్యలో కార్లు, బస్సులలో వీక్షకులు తరలివచ్చారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చున్న ఇస్రో ఇచ్చిన పిలుపుతో మధ్యాహ్నం పూట రాకెట్ ప్రయోగం కావడం వల్ల విపరీతంగా జనం తరలివచ్చారు. ఇది షార్ వర్గాలు కూడా ఊహించని సందడి. ఒక క్రికెట్ స్టేడియంలాగా వీక్షకుల గ్యాలరీ నిండిపోయింది. సూళ్లూరుపేట నుంచి ఆర్టీసి వారు ప్రత్యేకంగా బస్సులను కూడా నడిపారు. అయితే రాకెట్ ప్రయోగం మిట్టమధ్యాహ్నం జరిగినప్పటికీ ఆకాశంలో మబ్బులు కొంత నిరుత్సాహపరిచాయి. మొదట కొన్ని సెకన్ల పాటు రాకెట్ స్పష్టంగా కనిపించింది. దాని ప్రయాణం కూడా నాలుగు దశల ఇంజన్లు కనపడేలా సాగింది. కేరింతలు చప్పట్ల మధ్య మబ్బుల్లోకి వెళ్లిన రాకెట్ మళ్లీ కనిపించలేదు. దీనితో ఆకాశంలో పొగ మాత్రమే మిగిలింది. పెద్దసంఖ్యలో వచ్చిన వీక్షకులు కొంత నిరాశ చెందక తప్పలేదు. అయితే అనంతరం ప్రయోగం జరిగిన గమనాన్ని తెలియజేస్తూ ఇస్రో వారు తెరల మీద చూపించడంతో రాకెట్ ప్రయోగ విజయాన్ని ఆస్వాదించి వీక్షకులు ఆనందంగా తిరుగుముఖం పట్టారు. ఇదిలావుంటే భూటాన్ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు, విఐపిలు మాత్రమే కాకుండా అక్కడి మిలటరీ దళాలు కూడా శనివారం మధ్యాహ్నం షార్‌లో సందడి చేశారు. శ్రీహరికోటలో ప్రయోగం పర్యవేక్షించిన వారిలో ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్, షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్, విఎస్‌ఎస్‌సి డైరెక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ వి.నారాయణన్, యుఆర్‌ఎస్‌సి డైరెక్టర్ ఎం.శంకరన్, ఎంఎస్‌ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ, మిషన్ డైరెక్టర్ ఎస్‌ఆర్ బిజు, శాటిలైట్ డైరెక్టర్ టి.సెల్వి, భూటాన్ శాట్ ప్రాజెక్టు డైరెక్టర్ రవిచంద్రబాబు తదితరులు ఉన్నారు.

# మరో ఆన్‌లైన్ మోసం..

**డెల్టాప్లస్ సంస్థ పేరుతో 10లక్షలు దోచేసారు**
**లబోదిబో మంటున్న బాదితుడు - పోలీసులకు ఫిర్యాదు**

పెద్దపంజాణి నవంబర్ 26 ప్రభాతవార్త :

సమాజంలో టెక్నాలజి పెరిగిన కొద్ది మోసాలు సైతం అంతే స్థాయిలో జరుగుతున్నాయి ఆన్‌లైన్ వ్యాపారాలపేరిట ఏ దిక్కుమెక్కులేని సంస్థలు పెట్టి ప్రజలకు పర్సంటేజులు ఆశచూపి దోచుకుంటున్నారు. సైబర్ నేరాల పట్ల పోలీసు యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేస్తున్న కొంతమంది నకిలీ సంస్థలు అందించే కమీషన్‌లకు కక్కుర్తిపడి లక్షలాధిరూపాయలు పోగొట్టుకుంటున్నారు. దిక్కుమెక్కు లేని సంస్థలను నమ్మి వాటిలో లక్షలాధిరూపాయలు పెట్టుబడులు పెట్టి మోసపోతున్నారు. ఈ తరహ మోసానిక గురైన ఓ యువకుడు 10లక్షల రూపాయలు పోగొట్టుకొని తనకు న్యాయం చేయాలని పోలీసులును ఆశ్రయించాడు ఈ సంఘటనకు సంబందించి ఎస్సై స్వర్ణతేజ తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని వీరపల్లి పంచాయతీ కెలవాతి గ్రామానికి చెందిన గంగులప్ప కుమారుడు ఈశ్వర్‌ప్రసాద్ టెలీగ్రాం యాప్‌లో డెల్టాప్లస్ అనే సంస్థ లింకును క్లిక్ చేసి సంస్థతో వ్యాపార నిర్వాహణ ప్రారంభించాడు. ఈ యప్‌లో సంస్థ పెట్టిన లింకు ద్వారా ఈశ్వరప్రసాద్ ఆ సంస్థకు ఆన్‌లైన్‌లో నగదు చెల్లించి వివిద పరికరాలు, వస్తువులు కొనుగోలు చేసే వాడన్నారు. ఈ నేపథ్యంలో ఈశ్వర్‌ప్రసాద్ ఏకంగా 10లక్షల రూపాయలను ఇన్‌వెస్ట్ చేసాడని అయితే అందుకు సంభందించిన కమీషన్ అతనికి సంభందిత సంస్థ చెల్లించలేదన్నారు. ఈ విషయంగా ఈశ్వర్‌ప్రసాద్ సంభందిత సంస్థను ఆన్‌లైన్‌లో సంప్రదించగా మరో 10లక్షల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేస్తే కమీషన్ చెల్లిస్తామని సంస్థ ప్రతినిధులు ఈశ్వర్‌ప్రసాద్‌కు తెలిపినట్లు పేర్కొన్నారు. ఇదేదో వ్యవహారం తేడాగా వుందని ఇప్పటికే 10లక్షలు పోగొట్టుకున్న ఈశ్వర్‌ప్రసాద్ తనకు న్యాయంచేయాలని పోలీసులను ఆశ్రయించాడు. బాదితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ప్రజలు ఆన్‌లైన్‌మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివిద ఆకర్శణ యాప్‌లకు లోనుకావద్దని ఎస్సై స్వర్ణతేజ సూచించారు.

# గిట్టుబాటు ధర లేక ఆక్వా రైతులు విలవిల

### ఇదేం ఖర్మరా కార్యక్రమంలో టిడిపి నేతలు



చిల్లకూరు నవంబర్ 26 ప్రభాతవార్త

చిల్లకూరులోని జాతీయ రహదారిపక్కన కన్నె గంటి సీఫుడ్ కంపెనీ వద్ద శనివారం గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో అక్వారైతులతో కలిసి ఇదేం ఖర్మరా అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర కల్పించిందన్నారు. యూనిట్ కరెంట్ ధర 1.50 రూకే ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం హయాంలో గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలో ఉన్నారన్నారు. గతంలో ఎన్నో ప్రభుత ్వం రైతులను అన్ని విధాలా ఆదుకుందని రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అన్నారు. త్వరలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని గద్దెదింపడం ఖాయమని అన్నారు. అనంతరం జాతీయ రహదారిపై నాయకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్య క్రమంలో అబ్దుల్ అజీజ్, ఎంఎల్‌సి అభ్యర్ది కుంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే లు కురుగొండ్ల రామకృష్ణా, పాశం సునీల్‌కుమార్, టిడిపి నాయకులు, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, నరసింహయాదవ్, వేనాటి సతీష్‌రెడ్డి, మట్టం శ్రావణీ, గుండాల లీలావతి, డివిజన్‌లోని అన్ని మండలాల అద్యక్షులు, కార్యకర్తలు, ఆక్వారైతులు పాల్గొన్నారు.

# పేదల తలరాతలు మారుస్తున్న 'నవరత్న పథకాలు'

### ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి



తిరుపతిరూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహాన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు పేదల తలరాతలు మారుస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. పథకాలు పొందుతున్న లబ్ధిదారులందరూ ముఖ్యమంత్రిని తమ పెద్ద కొడుకుగా భావిస్తున్నారన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. శనివారం కలెక్టర్‌లో ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జరిగింది. సమావేశ ప్రారంభదశలో నవంబర్ 26 పురస్కరించుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు భారత రాజ్యాంగ ప్రస్తావన ప్రతిజ్ఞ చేసారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ వైయస్సార్ జగనన్న గృహ నిర్మాణాలలో ఐదవస్థానంలో ఉన్నామని, మన బడి నాడు-నేడు పథకం ద్వారా జిల్లాలో 2343 పాఠశాలలో వసతులు కల్పించామని, రెండోవ విడతలో రూ.164 కోట్లతో 862 పాఠశాలలలో వసతులు కల్పించామని, రెండోవ విడతలో 1079 పాఠశాలలను రూ.332 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సుదీర్ఘ పాదయాత్రలో గమనించిన అంశాల ఆదేశాల మేరకు తాను సూచించిన మ్యానిఫెస్టోలో 98శాతం హామీలను నెరవేర్చారన్నారు. జిల్లా జడ్పి చైర్మెన్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యకు సంబంధించి నాడు - నేడులో రెండో విడత అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేపట్టగలిగితే నిర్మాణాలు మరింత మెరుగ్గా సాగుతాయన్నారు. తిరుపతి ఎం.పి. గురుమూర్తి మాట్లాడుతూ సమాచారం కోరిన వెంటనే అధికారులు ఆలస్యం లేకుండా ప్రజాప్రతినిధులతో ల్యాబ్ సౌకర్యం పెంచే విధంగా చూడాలని కోరారు. దివ్యాంగులకు జారీ చేస్తున్న ధృవపత్రాలను తాత్కాలికంగా అందిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ టిడ్కో గృహాలు త్వరితగతిన లబ్దిదారులకు అందించాలని జాతీయ రహదారులకు సంబంధించి వంతెనల ప్రతిపాదనలు, కృష్ణపట్నం పోర్టుకు రహదారుల అనుసంధానం చేపట్టాలని కోరారు. ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ 2001లో ఎస్.టి.లకు గృహాలను మంజూరు చేసారని, నేడు అవి చాలా చోట్ల పాడై, పనికి రాకుండా కూలే దిశలో ఉన్నాయని పేదలు అదే గృహాలలో నివాసాలు ఉంటున్నారని వారికి కొత్త గృహాలను మంజూరు చేసేందుకు పరిశీలించాలన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా అవసరాలను తీర్చాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మదుసూధనరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు తరచూ పర్యటించి, పథకాల పర్యవేక్షణ ఉండాలన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఇచ్చిన భూమి అసైన్డ్ ల్యాండ్ జగనన్న కాలనీలకు అడిగిన వెంటనే పరిహారం లేకుండా వెంకటగిరిలో 97 ఎకరాలను తిరిగి ప్రభుత్వానికి అప్పజెప్పినా దాదాపు 200 మందికి రెండు సెంట్లు వంతున అందించగలితే మానవత్వం చాటుకున్నవాళ్ళం అవుతామన్నారు. జిల్లా విభజన అనంతరం వెంకటగిరి పరిధిలోని మూడు రూరల్ మండలాలను తుడా పరిధిలోకి తీసుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా జడ్పి చైర్మెన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జె.సి. డికె బాలాజీ, నగరపాలక కమీషనర్ అనుపమ అంజలి, డిఆర్వో శ్రీనివాసరావు, ఆర్డీఓలు కనకనరసారెడ్డి, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ సుప్రజ

తిరుపతి క్రైం, నవంబర్ 26, ప్రభాతవార్త

తిరుపతి జిల్లా ఎస్పి కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అడ్మిన్ అదనపు ఎస్పి సుప్రజ డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఏఎస్పీ మాట్లాడుతూ 1949 నవంబర్ 26 రాజ్యాంగం అసెంబ్లీలో ఆమోదపరిచిన రోజు అని తెలిపారు. ప్రతి సంవత్సరం శనివారం రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు. ఏ రోజు జాతీయ చట్టం దినోత్సవంగా కూడా జరుపుకుంటారని తెలిపారు. 1950 జనవరి 26న భారతదేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ దినోత్సవం మూలాలను తెలుసుకుని వాటికి అనుగుణంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వనజాక్షి, ఏఆర్‌డిఎస్పి నందకిషోర్, సిఐలు చంద్రశేఖర్ పిళ్లై, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉష్ణోగ్రతలు

26/11/2022



- తిరుపతి 29 డిగ్రీలు
- చిత్తూరు 31 డిగ్రీలు
- మదనపల్లి 24 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 31 డిగ్రీలు
- వెంకటగిరి 31 డిగ్రీలు
- గూడూరు 32 డిగ్రీలు

## బంగారం ధరలు

26/11/2022



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,925

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,373

## కోడిగ్రుడ్ల ధరలు

26/11/2022



కోడిగ్రుడ్డు :రూ.6.00

1 డజను: రూ.72.00

# ప్రభుత్వ భవన నిర్మాణాలు వేగవంతం

**- జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు**



చిత్తూరు, నవంబర్ 26 ప్రభాతవార్త:

జిల్లాలో గ్రామ సచివాలయాలు, వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లు, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు ఆదేశించారు. జడ్పీ సమావేశభవనంలో శనివారం జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధ్యక్షతన 1, 7వ స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గ్రామీణ మంచినీటి సరఫరా పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మంచినీరు అందించాలన్నారు. అలాగే డిసెంబర్ 31వ తేదీలోపు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని, దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులకు యుద్దప్రాదికపై ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాకు 524 గ్రామ సచివాలయాలు, 506 రైతు భరోసా కేంద్రాలు, 351 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు, 153 పాల శీతలీకరణ కేంద్రాలు, 142 వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీలు, 472 రూరల్ రోడ్డు కనెక్టవిటీ కార్యక్రమాలు మంజూరు అయ్యాయన్నారు.

# గురితప్పని పిఎస్ఎల్వి సి54



శ్రీహరికోట/తడ, నవంబర్ 26 ప్రభాతవార్త: శ్రీహరికోట నుంచి శనివారం ప్రయోగించిన పిఎస్ఎల్వి సి54 రాకెట్ గురి తప్పలేదు. అంతా ఇస్రో శాస్త్ర వేత్తలు అనుకున్నట్లుగానే రెండు వేర్వేరు కక్ష్యలలో ఈ రాకెట్ 9 ఉపగ్రహ లను క్షేమంగా విడిచిపెట్టింది. మధ్యాహ్నం 11.56 గంటలకు అంతరిక్షంలోకి దూసుకెళ్ళిన ఈ రాకెట్ మొదట 6 స్ట్రాపాన్ బూస్టర్లు రెండేసి చొప్పున అంటుకున్నాయి. ఆ తర్వాత 1,2 దశలు విడిపోయాయి. హీట్ షీల్డ్ కూడా సపరేట్ అయ్యింది. 3వ దశ ముగిసిన తర్వాత ఉపగ్రహాలుతో కూడిన 4వ దశ మొదలైంది. మన ఈ ఓ ఎస్.06 ఉపగ్రహాన్ని ముందుగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. అనంతరం 108నిమిషాలపాటు ఆర్బిట్లను మార్చుకుంటూ నిర్దేశిత కక్ష్యంలోకి చేరి మిగిలిన 8 చిన్న శాటిలైట్లను ఒక్కొక్కటిగా విడిచి పెట్టింది.

**2023లోనే మానవ రహిత గగన యాన్ : ఇస్రో ఛైర్మన్ సోమనాథ్**



2023లో మానవ రహిత గగన్ యాన్ ప్రయోగం శ్రీహరికోట నుంచి జరుగుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ తెలిపారు. మనుషులను పంపించే గగన్ యాన్కు ముందు రెండు మానవ రహిత ప్రయోగాలు నిర్వహి స్తామన్నారు. శనివారం షార్లోని మీడియా సెంటర్లో ఆయన మాట్లాడారు. షార్ నుండి ఆదిత్య ఎల్1ను సూర్యగ్రహ పరిశోధనల కోసం ప్రయోగిస్తా మన్నారు. ఎల్వీఎం3 రాకెట్ ద్వారా 36 ఓన్ వెబ్ శాటిలైట్లను ప్రయోగిం చన్నుట్లు సోమనాథ్ తెలిపారు. త్వరలోనే నావిక్ ఉపగ్రహ శ్రేణిని పిఎస్ఎల్వి రాకెట్ల ద్వారా కక్షకు చేర్చి నావిగేషన్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన చెప్పారు. ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్ను డిసెంబర్లో ప్రయోగిస్తామని పేర్కొన్నారు. ఫ్రెంచి గయానా నుంచి మన కమ్యునికేషన్ శాటిలైట్ను 2024లో ప్రయోగించే అవకాశం వుందని సోమనాథ్ వివరించారు.

# సూర్యప్రభ వాహనంపై 'సిరుల తల్లి'



తిరుచానూరు,నవంబర్ 26 ప్రభాతవార్త: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఏడవ రోజు శనివారం ఉదయం అమ్మవారు శ్రీసూర్యనారాయణ స్వామివారి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అశ్వాలు, వృషభాలు,గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు,భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో భక్తులకు అభయమిచ్చారు.ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. ఈ వాహనసేవల్లో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్,చిన్న జీయర్ స్వాములు,చంద్రగిరి ఎమ్మెల్యే,టిటిడి బోర్డు సభ్యుడు చెవిరెడ్డి భాస్కర్రెడ్డి,బోర్డు సభ్యులు పోకల అశోక్కుమార్, ముర్రంశెట్టి రాములు,జేఈఓ వీరబ్రహ్మం దంపతులు,ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఏఈఓ ప్రభాకర్రెడ్డి,ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి,ఏవిఎస్ఓ శైలేంద్ర బాబు, సూపరింటెండెంట్లు శేషగిరి, మధు తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం శ్రీకృష్ణ స్వామి ముఖ మండపంలో అమ్మవారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు.సాయంత్రం ఊంజల్సేవ వైభవంగా జరిగింది. ఈ వాహనసేవల్లో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్,చిన్న జీయర్ స్వాములు, చంద్రగిరి ఎమ్మెల్యే,టిటిడి బోర్డు సభ్యుడు చెవిరెడ్డి భాస్కర్రెడ్డి, బోర్డు సభ్యులు పోకల అశోక్కుమార్, ముర్రంశెట్టి రాములు,జేఈఓ వీరబ్రహ్మం దంపతులు,ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఏఈఓ ప్రభాకర్రెడ్డి,ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి,ఏవిఎస్ఓ శైలేంద్ర బాబు, సూపరింటెండెంట్లు శేషగిరి,మధు తదితరులు పాల్గొన్నారు.

## షార్లో రాకెట్ ప్రయోగాన్ని వీక్షించిన ద స్కూల్ విద్యార్థులు



శ్రీకాళహస్తి, నవంబర్ 26 ప్రభాతవార్త : పిఎస్ఎల్వి-సి54 రాకెట్ ప్రయోగాన్ని పట్టణంలోని దస్కూల్ విద్యార్థులు సతీష్దావన్ అంతరిక్ష కేంద్రం నుంచి శనివారం వీక్షించారు. షార్లోని విజిటర్స్ గ్యాలరీ నుంచి ప్రత్యేకంగా వీక్షించి, అక్కడ ఏర్పాటు చేసిన విజ్ఞాన కేంద్రంలో అనేక విషయాలు తెలుసు కున్నారు. విజిటర్స్ గ్యాలరీలో షార్ శాస్త్రవేత్తలు పిఎస్ఎల్వి-54 యొక్క ప్రయోజనాలను వివరించారు. ఈ రాకెట్ నుంచి 9 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపుతున్నామని తెలిపారు. ఒక్కొక్క ఉపగ్రహం యొక్క ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం 11:56గంటలకు నేల నుంచి నింగిలోకి నిప్పులు చిమ్ముతూ దూసుకెళ్ళిన సన్నివేశాన్ని చూసి విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దస్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు నెలల చిన్నారి మృతి!



శ్రీకాళహస్తి,నవంబర్ 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని వాటర్ వర్క్స్ కాలనీ రెండవ వీధిలో శనివారం జరిగిన ఓ సంఘటన వాడలో విషాదం నింపింది. వాటర్ వర్క్స్ కాలనీ రెండవ వీధిలో ఆరు నెలలుగా శ్రీకాళహస్తి మండలం వేడాం మిట్టకండ్రిగకు చెందిన మునిరాజా దంపతులు నివాసముం టున్నారు.వారికి మూడు నెలల క్రితం బాలుడు జన్మించాడు. ఆ బాబుకు కొత్తూరు నిఖిల్ అని నామకరణం చేసారు. మునిరాజ పెయింటింగ్ పనులకు వెళ్ళి కుటుంబాన్ని పోషిస్తున్నారు.ఈ నేపథ్యంలో రెండు రోజుల నుంచి చిన్నారి నిఖిల్కు జ్వరం రావటం నిత్యం ఏడుస్తుండటంతో మునిరాజ అసహనానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో బాబును ఆసుపత్రికి తీసుకెళ్ళాలన్న అంశంపై మునిరాజా, ఆతని భార్య స్వాతి వివాదపడ్డారు. దాంతో అసహనానికి గురైన మునిరాజ ఏడుస్తున్న బిడ్డను క్షణికావేశంలో చేతికొద్ది నేలమీద విసిరి కొట్టినట్లు సమాచారం. దాంతో ఆ బిడ్డ అపస్మారక స్థితికి చేరుకుంది. ఇరుగుపొరుగు వారు చిన్నారి నిఖిల్ను ఆసుపత్రికి తీసుకెళ్ళగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు.అర్బన్ సిఐ అంజూయాదవ్, ఎస్ఐ తిమ్మయ్యలు చేరుకొని విచారణ జరిపారు.

## జగనన్న పథకాలకు తిరుగులేదు: ఎమ్మెల్యే



శ్రీకాళహస్తి రూరల్,నవంబర్ 26 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి రూ.5నుంచి పది లక్షలు లబ్ది పొందుతున్నారని శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శనివారం ఆయన శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని ఏర్పేడు మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలను మాధవమాల, సచివాలయం పరిధిలోని గుండ్ల మిట్ట కండ్రిగ, చుండి గ్రామాల్లో నిర్వహిం చారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని హారతులు పట్టారు. ఎమ్మెల్యే మధుసూదనరెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు సంబంధించి వాకబు చేశారు. ఇన్ని పథకాలు అందిస్తున్న జగనన్నయే మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలన్నారు.

**ఏర్పేడు సమగ్రాభివృద్ధియే లక్ష్యం:**

శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని దీర్ఘకాలం తెలుగుదేశం పార్టీ ఒకే కుటుంబం పరిపాలించింది. ఏర్పేడు మండలం అభివృద్ధిగురించి పట్టించుకున్నారా? అని ప్రశ్నిస్తూ ముందుకు సాగారు. జగనన్న పాలనలో పరిశ్రమలు, విద్యాసంస్థలు, విమానాశ్రయం అభివృద్ధి,కేంద్ర విద్యాసంస్థలు ప్రగతిని అలాగే రైతాంగాన్ని గురించి పట్టించుకున్నారా? అని ప్రశ్నించారు. మీకుఅందుబాటులో ఉంటే నాయకుడు కావాలా? చుట్టపుచూపుగా వచ్చే నాయకులు కావాలో తెల్చు కోవాల్సిన ఎన్నికలు త్వరలో రాబోతున్నా యని చైతన్య పరిచారు. కార్యక్రమాల్లో మండల ఇన్చార్జి గున్నేరి కిషోర్రెడ్డి జడ్పిటిసి తిరుమలయ్య, ఎంపిపి గీత,వైస్ ఎంపిపి జనార్ధన్రెడ్డి, శ్రీనివాసయాదవ్, సింగిల్విండో చైర్మెన్ జనార్ధన్ యాదవ్, సర్పంచ్ కరిముల్లా,రామమూర్తి,ఎంపిటిసి కృష్ణవేణి, మండలాధ్యక్షుడు గురువారెడ్డి, ఉపాధ్య క్షుడు రాజారెడ్డి, నీలకంతారెడ్డి, మునిరత్నం రెడ్డి, చుండీరామచంద్రారెడ్డి,మునిరత్నం నాయుడు, రవి, గుర్నాథం, జనార్ధన్యాదవ్, దామోదర్రెడ్డి,రమణయ్య యాదవ్,ఎస్ ఎస్చంద్ర,బత్తిశెట్టి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## విజయంలో ప్రారంభమైన జాతీయ స్థాయి సైన్స్ కాంగ్రెస్ సదస్సు




చిత్తూరురూరల్, నవంబరు 26 ప్రభాతవార్త: విజయం విద్యాసంస్థలు, ఇండియన్ సైన్స్ కాంగ్రెస్, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సంయుక్తంగా రెండు రోజుల పాటు నిర్వహించే జాతీయ స్థాయి సైన్సు కాంగ్రెస్ సదస్సును శనివారం ప్రారంభించారు. ఈ సదస్సులో ఎస్వీ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ ఆర్.రామ్మూర్తి సమావేశానికి అధ్యక్షత వహించగా శాస్త్ర సాంకేతిక అంశాలలో మహిళల నిరంతర అభివృద్ధి అనే అంశంపై పలువురు వక్తలు ప్రసంగించారు. జాతీయ సైన్స్ కాంగ్రెస్ సంస్థ జనరల్ సెక్రటరీ రామక్రిష్ణ, జనరల్ ప్రెసిడెంట్ శ్రీమతి విజయలక్ష్మీలు మాట్లాడుతూ ఉన్నత విశ్వవిద్యాలయాలలో మహిళల చేరిక పెరగాలనీ, ఉన్నత విద్యాభ్యాసం చేస్తూ శాస్త్ర సాంకేతిక రంగాలలో వారి ప్రాధాన్యతల పెంచుకోవాలని కోరారు.విజయం విద్యాసంస్థల అధినేత డా.ఎం. తేజోమూర్తి మాట్లాడుతూ ఇటువంటి గొప్ప సదస్సు విజయం కళాశాలలో నిర్వహించడం తమకు ఎంతో గర్వకారణంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సైన్స్కాంగ్రెస్ సంస్థ ప్రొఫెసర్ భూపతినాయుడు, మాజీ జనరల్ ప్రెసిడెంట్ అశోక్కుమార్ సక్సేనా, గంగాధర్, కాశ్మీర్రాజా, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



బంగారుపాళ్యం, నవంబర్ 26 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ దినోత్సవంను శనివారం బంగారుపాళ్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్రాజా పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సోమశేఖర్, వైకాపా నాయకులు సర్దార్, కృష్ణమూర్తి, జగదీష్, దళిత సంఘ నాయకులు చంద్రన్, దేవా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన 20 గ్రాముల బంగారు నగలు అప్పగింత



చిత్తూరు, నవంబర్ 26 ప్రభాతవార్త: స్కూటీపై వెళ్తు హ్యాండ్బ్యాగు పడిపోవడంతో ఆ హ్యాండ్బాగులో వున్న 20 గ్రాముల బంగారు నగలను చిత్తూరు టుటౌన్ పోలీసులు గురువారం స్కూటీ యాజమానికి అందజేశారు. దుర్గానగర్ కాలనీలో నివాసం వుంటున్న మాలిక్ అనే వ్యక్తి స్కూటీపై తన స్వగ్రామం తవణంపల్లి మండలం వెళ్ళడానికి స్కూటీపై కుటుంబసభ్యులతో బయలు దేరాడు. ఇతను స్కూటీపై రోసినగర్ మీదుగా ఇరువారం వరకు వచ్చి అక్కడ పెట్రోల్ వేయించుకోవడానికి స్కూటీ నిలువుదల చేశాడు. ఈ సమయంలో స్కూటీలో తగలించి వున్న హ్యాండ్ బ్యాగు కన్పించకపోవడంతో ఆందోళనకు గురైన మాలిక్ హ్యాండ్ బ్యాగులో విలువైన బంగారు నగలు వున్నాయని చిత్తూరు టుటౌన్ ఎస్ఐ మల్లికార్జునకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎస్ఐ మల్లికార్జున స్పందించి సత్వరం కమాండ్ కంట్రోల్ రూమ్కు సమాచారం అందించి స్కూటీ వచ్చిన రహదారిని పరిశీలించారు. ఈ సమయంలో ఓ వ్యక్తి హ్యాండ్ బ్యాగు తీసుకొని వెళ్తున్నట్లు గుర్తించడంతో సిసి కెమెరాల ఆధారంగా ఆ వ్యక్తి లిటిల్ఫ్లవర్ స్కూల్ వెనుక వైపు నివాసం వున్నట్లు పోలీసులు గుర్తించారు. పొరుగున వున్న సంతల్లో కూరగాయాల వ్యాపారం చేసే రఘుకు ఆ హ్యాండ్ బ్యాగు దొరకడంతో అతను ఇంటికి వెళ్ళి ఆ హ్యాండ్బ్యాగును వుంచి కూరగాయల వ్యాపారంకు వెళ్ళిపోయాడు. పోలీసులు అతని నుండి హ్యాండ్ బ్యాగును స్వాధీనం చేసుకొని అందులోని 20 గ్రాముల బంగారు నగలను మాలిక్కు అందజేశారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



కాణిపాకం, నవంబర్ 26 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు శనివారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. తిరుపతికి చెందిన మల్లికార్జునరెడ్డి అనే భక్తులు 1,00,116 రూపాయలను విరాళం గా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆలయ ఏఈఓ విద్యాసాగర్రెడ్డి, సూపరెండెంట్ కోదండపాణిలకు అందజేశారు. కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ రమేష్, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా రీ సర్వే పనులను చేపట్టండి : కలెక్టర్



పలమనేరు,నవంబర్ 26,ప్రభాతవార్త: మండలంలో రీ సర్వే పనులను పారదర్శకంగా చేపట్టాలని, రైతుల నుండి వచ్చిన అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం డిక్లరేషన్ అందించాలని సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ మేరకు మండలంలోని జల్లిపేట రెవిన్యూ గ్రామంలోని ముడివారిపల్లెలో జరుగుతున్న స్వామిత్వ (గ్రామ కంఠం)పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖచ్చితమైన కొలతలతో సర్వే చేపట్టి 9(2) నోటీసు ఇచ్చి అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం డిక్లరేషన్ ఇవ్వాలని సూచించారు.

**మల్బరీ సాగును ప్రొత్సహించండి:**

సముద్రపల్లె సచివాలయను ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ మేరకు ఆ ప్రాంతంలో అధికంగా రైతులు ఏ పంటను సాగు చేస్తున్నారన్న వివరాలు కోరగా సిరికల్చర్ అసిస్టెంట్ సముద్రపల్లెలో 297 ఎకరాలలో సుమారు 137 మంది రైతులు మల్బరీ సాగు అధికంగా చేస్తున్నారని మల్బరీ సాగు ద్వారా పట్టు గూళ్ళను పలమనేరు,కోలార్,చింతామణి,మదనపల్లెలలో విక్రయిస్తున్నారని తెలపగా మండలంలో మల్బరీ సాగుపై రైతులకు అధికారులు అవగాహన కల్పించి ప్రోత్సహించిలని సూచించారు.

**నాడు నేడు పనులను నాణ్యవంతంగా పూర్తి చేయండి:**

పర్యటనలో భాగంగా కలెక్టర్ కోతిగుట్ట ప్రభుత్వం పాఠశాలలో రూ.11.9లక్షల అంచనాతో నిర్మిస్తున్న నీటి వసతితో కూగిన మరుగుదొడ్ల నిర్మాణ పనులను, పెంగరగుంట ప్రభుత్వ పాఠశాలలో రూ.1.20కోట్లతో నిర్మిస్తున్న 8 తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు.నాడు నేడు పనులలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎప్పటికప్పుడు అధికారులు పనులను పరివేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్,ఆర్డిఓ రామక్రిష్ణారెడ్డి,తహసీల్దార్ కుప్పుస్వామి,ఎంఈఓ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద రీతిలో యువకుడు మృతి!

రామకుప్పం, నవంబర్ 26 ప్రభాతవార్త : రామకుప్పం మండలం 89 పెద్దూరుకు చెందిన ఏలుమలై (37)అనుమానాస్పద రీతిలో శనివారం మృతి చెందాడు. బంధువులు, స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. గ్రామానికి చెందిన సెల్వం కుమారుడు ఏలుమలై శనివారం ఉదయం ఇంటినుంచి బయలుదేరి తిరిగిరాలేదు. ఉపాధి కోసం వెళ్లి ఉంటాడని కుటుంబీకులు భావించారు. ఇంతలోనే అడవిలో ఓ చెట్టుకు ఉరేసుకుని మృతి చెందాడని పుకార్లు వచ్చాయి. అనంతరం ఏలుమలై మృతదేహాన్నిలగేజ్ ఆటోలో రామకుప్పం పిహెచ్సి వద్దకు తెచ్చారు. అప్పటికే అతను మృతి చెంది ఉండడంతో కుటుంబీకులు, బంధువులు పోలీస్స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. ఏలుమలైని గొల్లపల్లికి చెందిన కొందరు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్రషంలో రాజ్యాంగ వ్యతిరేక పాలన రాజ్యమేలుతోంది

**-మాజీ మంత్రి అమరనాథరెడ్డి**

పలమనేరు,నవంబర్ 26 ప్రభాతవార్త: రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేఖ పాలన రాజ్యమేలుతుందని మాజీ మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు.శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నాడు ఎన్నో కష్టాలు పడి స్వాతంత్ర్య సమరయోధులు నిర్మించిన వ్యవస్థలను నేడు ముఖ్యమంత్రిజగన్మోహన్రెడ్డి విధ్వంసం చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పరిహాసం అయిందని, జగన్మోహన్రెడ్డి పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యం అనే పదానికి అర్థమేరిపోయిందన్నారు.బీహార్లో కన్నా ఏపీలోనే అక్రమ నిర్బంధాలు ఎక్కువయ్యాయని, పోలీసులు చట్టనిబంధనలు అనుసరించడం లేదన్నారు. పోలీసులు తీరుతో రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలు కావడం లేదని పేర్కొన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం 5వేలకు పైగా కోర్టు కేసులను ఎదుర్కొంటుందంటే రాష్ట్రంలో ఎంతగా రాజ్యాంగ వ్యతిరేక పాలన నడుస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు.

## రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలన.. ఇదేం ఖర్మ

**- తెదేపా ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం**



కుప్పం, నవంబర్ 26 ప్రభాతవార్త : రాష్ట్రంలో సిఎం జగన్రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక పాలన సాగిస్తున్నారని ఇదేం ఖర్మ రాష్ట్రానికి అని ప్రజలు గగ్గోలు పెడుతున్నారని కుప్పం తెదేపా ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, చంద్రబాబు కార్యదర్శి మనోహర్ పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా॥ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వైకాపా పాలనలో ప్రజాస్వామ్యం పరిహాసమై ఎదన్నారు. రాష్ట్రంలో పోలీసుల తీరుతో ఎమర్జెన్సీని తలపిస్తున్నాయన్నారు. రూల్ ఆఫ్ లా అమలు కావడం లేదన్నారు. న్యాయవ్యవస్థపై అధికార పార్టీ దాడులు చేస్తోందన్నారు. హైకోర్టు న్యాయమూర్తులను సైతం దూషించారన్నారు. రాజధాని రైతులపై దాడులు చేశారన్నారు. ప్రభుత్వం ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతోందని విమర్శించారు. ఒక సామాజిక వర్గంపై కక్షతో ప్రభుత్వ అధికారులకు కూడా కులాన్ని ఆపాదిస్తున్నారన్నారు. రాష్ట్రంలో స్టేట్ టెర్రరిజం నడుస్తోందన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాక రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర నేత గోపీనాథ్, నేతలు ప్రేమ్కుమార్, రాజ్కుమార్, విశ్వనాథనాయుడు, బాబునాయుడు, ఆనందరెడ్డి, సాంబశివం, డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, మునస్వామి, ఆర్ముగం, మురుగేష్, మునెప్ప, ముఖేష్, రవి, అనసూయ, సుగుణమ్మ, ఎల్లప్ప, కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'చెప్పాలనిఉంది' చిత్రం ఘన విజయం సాధిస్తుంది!

**-హీరో యాష్ పూరి**



తిరుపతి ప్రెస్క్లబ్,నవంబర్ 26 ప్రభాతవార్త: గతంలో మెగాస్టార్ చిరంజీవి నటించిన 'చూడాలనిఉంది' అనే సినిమా ఎలా అయితే విజయవంతం అయిందో, అదే విధంగా తాము నటించిన 'చెప్పాలని ఉంది'(ఒక మాతృ భాష కథ) అనే సినిమా కూడా ఘన విజయం సాధిస్తుందని ఆ చిత్ర కథా నాయకుడు, కథానాయిక యాష్ పూరి,స్టఫి పటేల్లు ధీమా వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూపర్గుడ్ ఫిల్మ్స్ మరియు హామ్స్టెక్ పిల్మ్స్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో హీరో హీరోయిన్లుగా తమతో పాటు ప్రధాన పాత్రల్లో తణికెళ్ల భరణి,మురళి శర్మ, సునిల్, సత్య, రఘుబాబు, అలిలు నటించారన్నారు.సంగీత దర్శకుడిగా అస్లామ్ కేయి, దర్శకుడిగా అరుణ్ భారతిల చేతుల్లో రూపుదిద్దుకున్న ఈ చిత్రం డిసెంబర్ 9వ తేదీన ఉభయ తెలుగు రాష్ట్రాలలో విడుదల కానుందన్నారు.ఈ చిత్రంలో తాను జర్నలిస్టుగా నటించానని, మొదటి సారిగా వెండితెరకు పరిచయమయిన తమను తెలుగు ప్రేక్షకులు నిండు మనసుతో ఆదరించాలని ఈరో యాష్ పూరి కోరారు.

## మూడు రాజధానులకు మద్దతుగా రౌండ్ టేబుల్ సమావేశం



పుత్తూరురూరల్, నవంబరు 26 ప్రభాత వార్త: మూడు రాజధానులకు మద్దతుగా రౌంట్ టేబుల్ సమావేశం మంత్రి రోజా సోదరుడు రామ్ప్రసాద్రెడ్డి అధ్యక్షతన, పుత్తూరు మండలం కేకేసీ విద్యాసంస్థలో నిర్వహించారు. రౌండ్ టేబుల్ సమావేశానికి ముందు భారత రాజ్యాంగ ఆమోదించబడిన రోజు పురస్కరించుకుని బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ని స్మరించి సమావేశాన్ని ప్రారంభించారు. నగరి నియోజకవర్గంలోని మేధావులు, వివిధ రంగానికిచెందిన డాక్టర్లు, న్యాయవాదులు, విద్యాసంస్థల యాజమాన్లు, ప్రిన్సిపాల్, ఎన్జీవో, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొని మూడు రాజధానుల వల్ల రాష్ట్రానికి ప్రజలకు వివిధ ప్రాంతాలకు కలిగే ఉపయోగాలను వారి అనుభవ రీత్యా పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రోజా సోదరులు రామ్ప్రసాద్రెడ్డి మాట్లాడుతూ గతంలో ఒకే ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం వల్ల యావత్ రాష్ట్రం విడిపోయి కష్టాలు చేవి చూశామని, ఒక ప్రాంతం ప్రజలు మాత్రమే అభివృద్ధి చెందారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అన్ని ప్రాంతాల వారికి సమాన న్యాయం సమాన అభివృద్ధి చెందాలని వికేంద్రీకరణ చేసి మూడు రాజధానుల ఆలోచనను ప్రజలకు అంకితం చేస్తూ ఆమోదింపచేశారని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ యుగంధర్, సీనియర్ న్యాయవాది, మాజీ ఏజీపీ రవీంద్ర, విద్యాసంస్థల యాజమాన్యాలు నరసింహ, హరినాథ్రెడ్డి, కె.టి.ప్రసాద్, న్యాయ వాది రాయుడు, యువ న్యాయవాదులు దిలీప్కుమార్, యువ డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, చైర్మన్ హరి, ఎంపీపీ మునివేలు, నింద్ర ఎంపీపీ దీప, వైస్ చైర్మన్ జయప్రకాష్, కో-ఆప్షన్ అనిల్, శ్యామ్లాల్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాళ్ళపల్లి పంచాయతీలో 'చిరుత పులి' సంచారం

**-భయాందోళనలో లక్ష్మీపురం, ఇందిరమ్మ కాలనీల ప్రజలు**

తిరుపతిరూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ పెరుమాళ్ళపల్లి గ్రామ పంచాయతీలో పులి సంచరిస్తుందని గ్రామ సర్పంచ్ జోగి మోహన్కుమార్ తెలిపారు. పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం, ఇందిరమ్మ కాలనీలలో పులి సంచరిస్తూ ఆరుబయట ఉన్న పశువులపై దాడిచేసి తినటానికి ప్రయత్నించిందని, ఇప్పటికే వీధి కుక్కలపై దాడి చేసి చంపినట్లు స్థానికులు తెలిపినట్లు తెలిపారు. ఆయా కాలనీలలో చిరుత సంచరిస్తున్నట్లు ఆనవాలు ఉన్నాయన్నారు. లక్ష్మీపురం, ఇందిరమ్మ కాలనీలు శేషాద్రి అడవులకు సమీపంలో, జూపార్కు ప్రహరి గోడకు ఆనుకుని ఉన్నాయని, ఈ కాలనీలలో 150 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని తెలిపారు. రాత్రి వేళలలో పులి సంచరించడంతో లక్ష్మీపురం, ఇందిరమ్మ కాలనీ, చందమామ పల్లి గ్రామ ప్రజలు భయాందోళనకు గురైతున్నారని వాపోయారు. రాత్రి వేళలలో ఇంటి నుండి బయటకు రావాలంటే బేంబేలెత్తుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కాలనీ ప్రజలు బయట పనులు ముగించుకుని ఇంటికి వెళ్ళాలంటే అరి చేతిలో ప్రాణాలు పెట్టుకుని వస్తున్నారన్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి జనవాసాలలో పులి సంచారాన్ని గుర్తించి, క్రూర మృగం నుండి తమ ప్రాణాలను కాపాడాలని స్థానికులు వేడుకొంటున్నారు.

## జగనన్న నిర్మాణ కార్మికులను పెంచండి : కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 26 ప్రభాతవార్త : జగనన్న ఇళ్ళ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అందుకు అవసరమైన ఇంటి నిర్మాణ కార్మికులను పెంచుకోవాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. ఎం.కొత్తపల్లి లే అవుట్లోని ఇంటి నిర్మాణాలను శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు వేగవంతంగా చేపట్టి సకాలంలో నిర్మాణాలను పూర్తి చేయాలని, అనుకున్న మేరకు డిసెంబర్ 21న గృహప్రవేశాలకు ఇళ్ళను సిద్ధం చేయాలని కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు.లే అవుట్లో ఇంటి నిర్మాణ పనుల్లో ఇబ్బంది రాకుండా రోడ్లును ఏర్పాటు చేసుకోవడం, ఇళ్ళ నిర్మాణాలకు అవసరమైన సిమెంట్, ఐరన్ కొరత లేకుండా హౌసింగ్ అధికారులతో కలిసి పని చేయాలని కమిషనర్ తెలిపారు. లే అవుట్ పరిశీలనలో కమిషనర్ వెంట డిఈలు విజయకుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్, హౌసింగ్ సిబ్బంది, అమ్నెటి సెక్రెటరీలు పాల్గొన్నారు.

## అరాచకపాలనకు చరమగీతం పాడాలి

**-అంబేద్కర్ విగ్రహానికి టిడిపి వినతిపత్రం**



తిరుపతి,నవంబర్ 26 ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం 74వ ఆమోద దినోత్సవం సందర్భంగా శనివారం తిరుపతి ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తెలుగు దేశం పార్టీ నేతలు నివాళులర్పించారు. రాష్ట్రంలో సాగుతున్న అరాకచపాలనకు చరమగీతం పాడాలని, జగన్రెడ్డి రాజ్యాంగం వ్యతిరేక పాలనతో ఇదేమి ఖర్మణా రాష్ట్రానికి అని ప్రజలు గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగం ఆమోద దినోత్సవం పురస్కరించుకుని టిడిపి నాయకులు ఇన్ఛార్జి ఎం.సుగుణమ్మ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర,జిల్లా కమిటీ నాయకులు సూరాసుధాకర్రెడ్డి, వి.పుష్పావతి యాదవ్, బుల్లెట్రమణ, మునిశేఖర్రాయల్, గంగులయ్య, వట్టికుంట శంకరనారాయణ, మహేష్ యాదవ్, కుమారమ్మ, నాగరాజు రేవతి, రాజారామ్, సందీప్, రామ్మోహన్, వెంకీ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎమర్జెన్సీని తలపిస్తున్న పోలీసుల పాలన బీహార్ కంటే ఎక్కువ నిర్బంధాలవుతున్నాయన్నారు. పోలీసుల తీరుతో రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలుకావడం లేదని ఆరోపించారు. న్యాయ వ్యవస్థపై నమ్మకం లేకపోతే పార్లమెంట్కు వెళ్ళి ఏపి హైకోర్టును మూసివేయమని అడగడం అని న్యాయవాదులు వాపోయారంటే రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతరేకపాలన సాగుతుందో అర్థమవుతుందన్నారు. ఇవన్నీ చూస్తుంటే రాష్ట్రానికి ఇదేమీ కర్మరా అంటూ ప్రజలు ఏడుస్తున్నారన్నారు.

## గంగవరంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



గంగవరం, నవంబరు 26 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని గంగవరంలో ఘనంగా నిర్వహించారు.శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన గంగవరం అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపిపి నీరుగట్టి వెంకటరమణ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి తాహశీల్దారు మురళీ, పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ప్రహ్లాద,సర్పంచుల సంఘం అధ్యక్షుడు గిరిరాజారెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కె.నాగరాజగౌడు, మహేష్, భాస్కర్, విజయ్, సుమంత్, అనిల్, బద్రి, దేవ,జమీల్, ముజ్జు, రెడ్డెప్ప, మణి, మురళి, గంగాధర్, బాలక్రిష్ణ, నారాయణలు పాల్గొన్నారు.